క్లుప్తంగా

గుడి నిర్మాణానికి భూమిపూజ



నందిమండలంలో గుడి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

పెండ్లిమర్రి : మండలంలోని నందిమండలం గ్రామంలో గురువారం వైఎస్సార్‌సీపీ నాయకుడు, ఆగ్రోకార్పొరేషన్ డైరెక్టర్ చావలి శివ సొంత స్థలంలో సొంత నిధులతో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి గుడి నిర్మాణానికి ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనూరాధ, వైఎస్సార్‌సీపీ నాయకులు మహేశ్వర్‌రెడ్డి, రవి, గిరిధర్‌రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

పులివెందులలో మొదటిరోజు నామినేషన్ నిల్

పులివెందుల : 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి గురువారం నుంచి నామినేషన్ల పర్వం మొదలైంది. అయితే పులివెందుల నియోజకవర్గానికి సంబంధించి మొదటిరోజు ఏ పార్టీకి చెందిన అభ్యర్థులుకానీ, ఇండిపెండెంట్‌లు కానీ నామినేషన్ దాఖలు చేయలేదు. గురువారం ఎవరూ నామినేషన్లు దాఖలు చేయలేదని ఆర్‌ఓ వెంకటేశులు తెలిపారు.

నేడు ఎన్నికల ప్రచారం

వల్లూరు : మండలంలోని తప్పెట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని తప్పెట్ల, పుల్లారెడ్డిపేట, చెరువుకిందిపల్లె గ్రామాల్లో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి వైఎస్‌ఆర్‌సీపీ ఎన్నికల ప్రచారం జరుగుతుందని ఆ పార్టీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్‌టీసీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. మండలంలోని వైఎస్‌ఆర్‌సీపీకి చెందిన ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

ఓటు హక్కును వినియోగించుకోండి



నాటకాన్ని ప్రదర్శిస్తున్న కళాజాత సభ్యులు

కమలాపురం : ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎస్‌ఐ హృషికేశ్వర్‌రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు మండలంలోని కోగటం గ్రామంలో పోలీస్ కళా జాగృతి బృందంతో కనువిప్పు నాటకాన్ని ప్రదర్శించారు. ప్రలోభాలకులోను కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రశాంత ఎన్నికలు జరిగేలా అందరూ సహకరించాలని నాటకం, పాటల రూపంలో సందేశాన్ని ఇచ్చారు. అనంతరం ఎస్‌ఐ మాట్లాడుతూ పార్టీల పేరు చెప్పి పంతాలు, పట్టింపులకు పోరాదన్నారు. ఏదైన సమస్య వస్తే తక్షణం పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది, కళాశాల సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రచారానికి కరువైన స్పందన



వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళలకు టిఫెన్ పెట్టిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పులివెందుల రూరల్ : పులివెందుల పట్టణంలో కాంగ్రెస్‌పార్టీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిలను గెలిపించాలని వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె నర్రెడ్డి సునీత ఆమె భర్త నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డిలు గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. దీనిపై ప్రజలు స్పందించకపోవడంతో మండలంలోని పలు గ్రామాల నుంచి మహిళలకు రూ.500ల నుంచి రూ.600లు ఇచ్చి ప్రచారానికి పిలిపించుకున్నారు. అలాగే వారికి ఉదయం టిఫెన్, మధ్యాహ్నం భోజనం వసతి కల్పిస్తూ ప్రచారంలో తిప్పుకున్నారు.

జగనన్న సీఎం అయితే మళ్లీ సంక్షేమ పథకాల అమలు



వల్లూరు : ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్‌టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి

వల్లూరు : జగనన్న మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు కుల మతాలు, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని కమలాపురం ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్‌టీసీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి ఓటర్లను కోరారు. మండలంలోని కొప్పోలు గ్రామ పంచాయతీ పరిధిలోని కొప్పోలు, పుత్త చిన్నాయపల్లె, గొల్లఓబాయపల్లె, కుమారునిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్త కొట్టాలు గ్రామాల్లో గురువారం వారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైఎస్‌ఆర్‌సీపీ కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, కమలాపురం అసెంబ్లీ అభ్యర్థి పీ రవీంద్రనాథరెడ్డిలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు బీజేపీ, జనసేనతో కలిసి మళ్లీ అనేక అబద్ధపు హామీలతో ప్రజలను మోసగించడానికి వస్తోందని వారి మాటలు నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సీపీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి, పార్టీ నేతలు వేణుగోపాల్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వెంకట్రామిరెడ్డి, శంకర్ రెడ్డి, చంద్రఓబుల్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, కుళాయిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, కొండారెడ్డి, బోరెడ్డి, గోపాల్‌రెడ్డి, సుబ్బారెడ్డి, దేవేంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, మునిరెడ్డి, సుబ్బరామిరెడ్డి, వాసుదేవరెడ్డి, వంశీధర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పులివెందులలో..

పులివెందుల టౌన్ : సంక్షేమ పాలన కొనసాగాలంటే వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎం చేసుకునేందుకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ రుక్మిణీలతో కలసి బైపాస్‌రోడ్డు, పాల్‌రెడ్డి ఫంక్షన్‌హాల్, అంబకపల్లెరోడ్డు, నర్సారెడ్డి పెట్రోల్‌బంక్, భాకరాపురం, తదితర ప్రాంతాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీకి పోటీ చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, పార్లమెంటుకు పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డికి మీ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి, వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్ర ప్రజలకు మేలు జరగాలంటే మళ్లీ జగన్ సీఎం కావాలన్నారు. కార్యక్రమంలో సివిల్‌సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, కౌన్సిలర్ గండిరాము, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, జేసీఎస్ ఇన్‌చార్జులు పార్నపల్లి కిశోర్, చంద్రమౌళి, కో ఆప్షన్ చంద్రమౌళి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డేనియల్‌బాబు, కౌన్సిలర్లు సిద్దయ్య, రంగనాయకులు, ఖాదర్‌బాషా, మాజీ కౌన్సిలర్లు రామనాథ్, చలపతి, వార్డు కన్వీనర్ శ్రీరంజన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కొమెర హరినాథ్, కొంగనపల్లి మురళి, పద్మనాభరెడ్డి, మధురెడ్డి, సంపత్, ప్రశాంత్, శేఖర్ నాయుడు, మస్తాన్‌వలి, రవి, శ్రీరాములు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : మండలంలోని హిమకుంట్ల గ్రామంలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకులు గండ్లూరి వీరశివారెడ్డి మండల అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, మాజీశాసనమండలి డిప్యూటీ చైర్మన్ సతీష్‌కుమార్‌రెడ్డి కుమారుడు తుషార్ నాగిరెడ్డితో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా, వైఎస్ అవినాష్‌రెడ్డిని ఎంపీగా ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో నెట్‌క్యాబ్ డైరెక్టర్ కిషోర్‌రెడ్డి, వైసీపీ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, శేఖర్ రెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, శివానందరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, రమణారెడ్డి, వెంకటనారాయణరెడ్డి, రామాంజనేయులురెడ్డి, సీకే వెంకటనాగిరెడ్డి, వెంకటరామిరెడ్డి, సీబీ రామనాగేశ్వరరెడ్డి, రంగారెడ్డి, బాబురెడ్డి, వెంకటరెడ్డి, బోరు వెంకటనాగిరెడ్డి, దేవిరెడ్డి గోపాల్‌రెడ్డి, సీ.రామనాథరెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, సీకే శివారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తొండూరులో..

తొండూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని తొండూరు మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డిల తెలిపారు. గురువారం మండలంలోని పాలూరు, యాదవవారిపల్లె గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. పాలూరు సర్పంచు గంగిరెడ్డి, చంద్రారెడ్డి, భాస్కర్‌రెడ్డి, యాదవవారిపల్లె శివశంకర్, మహేశ్, రాష్ట్ర డైరెక్టర్లు సురేష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శశికాంత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, గంగిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రమణ, లక్ష్మిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



తొండూరు : ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ మధురెడ్డి, తదితరులు

చక్రాయపేటలో..

చక్రాయపేట : ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ముఖ్యమంత్రి జగనన్నను, ఎంపీ అవినాష్‌రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలని మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డితో పాటు ఆయన తనయుడు వైఎస్ రాహుల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సతీష్‌రెడ్డి తనయుడు రోహన్ నాగిరెడ్డిలు తెలిపారు. మండలంలోని కుమార్లకాలువ గ్రామం చెరువుకంపల్లె, గొల్లపల్లి దళితవాడ, ఆవులమండ్లపల్లె, ఆంజనేయపురం గ్రామాల్లో వారు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అందరు ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శివప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ మాధవి బాలకృష్ణ, సర్పంచులు శ్రీధర్‌రెడ్డి, హర్షద్ బాషా, ఎంపీటీసీలు గంగిరెడ్డి, శ్రీనివాసులు, నేతలు శ్రీరామ్, గురు, శివ, సురేష్, గంగిరెడ్డి, మునిరత్నం రెడ్డి, రవి, రమేష్, ప్రభాకర్‌రెడ్డి, జగన్, ప్రసాద్‌తో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు దీవించి మరోసారి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు యువరాజ్‌రెడ్డి, శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డిలు కోరారు. గురువారం మండలంలోని ముతుకూరు గ్రామంలో స్థానిక నేతలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీ అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, ఎంపీటీసీ చంద్రఓబుల్‌రెడ్డి, సర్పంచు గంగాదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రగోపాల్‌రెడ్డి, మస్తాన్‌రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, పోలీసు గంగిరెడ్డి, జయచంద్రారెడ్డి, జడ శివారెడ్డి, కొప్పల చంద్రశేఖర్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్‌రెడ్డి, గజ్జల రామాంజనేయరెడ్డి, గంగులయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చెరువుకంపల్లెలో ఫ్యాన్‌గుర్తుకు ఓట్లు వేయాలని కోరుతున్న వైఎస్ కొండారెడ్డి, రోహన్ నాగిరెడ్డి

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : రాష్ట్రంలో కులమతాలు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తై, అల్లుడు డాక్టర్ రమ్యతారెడ్డి, విజయబాస్కర్‌రెడ్డిలు కోరారు. గురవారం మాచునూరు గ్రామ పంచాయతీలోని బుడ్డాయపల్లె, చావలి, అరవేటిపల్లె, చౌటపల్లె, చౌటపల్లె దళితవాడ, మాచునూరు, మాచునూరు దళితవాడ, కొత్తపేట, ఏరాసుపల్లె గ్రామాల్లో వారు ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డి, ఎంపీపీ వరలక్ష్మి, జేసీఎస్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, సర్పంచ్ లావణ్య పాల్గొన్నారు.

చెన్నూరు : స్థానిక ఒకటవ సచివాలయం పరిధిలో చింతకొమ్మదిన్నె జెడ్పీటీసీ పోచంరెడ్డి నరేన్ రామాంజనేయులురెడ్డి ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డిని, ఎంపీ అవినాష్‌రెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. మండల ప్రజల సమస్యలను పరిష్కరించిన రవీంద్రనాథ్‌రెడ్డిని మూడవసారి గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మా రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, జి.ఎన్.భాస్కర్‌రెడ్డి, ఆర్‌వీఎస్‌ఆర్, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, ఎం.రవిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాసరాజు, గుమ్మల మధుసూదన్‌రెడ్డి, మెడికల్ రవి, సొసైటీ అధ్యక్షుడు అల్లి శ్రీరామమూర్తి, నాయకులు అన్వర్‌బాషా, మునీర్‌అహ్మద్, జుమన్, నూర్, సాదిక్ అలీ, కరీం, ఫకీర్, అబ్దుల్‌రబ్, వారిష్, హస్రత్, సత్యరాజు, ప్రదీప్‌కుమార్‌రెడ్డి, నిత్య పూజయ్య పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : మండలంలోని పార్నపల్లెలో మండల ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి ఆయన సోదరుడు వైఎస్ అభినయ్‌రెడ్డిలు వైఎస్సార్‌సీపీ నాయకులు రమేష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను భారీ మెజార్టీతో గెలపించాలని ఓటర్లను వారు అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పీవీ సుబ్బారెడ్డి, యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు బాబురెడ్డి, మల్లికార్జునరెడ్డి, సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రనాథరెడ్డి, లింగాల, చిన్నకుడాల సింగిల్‌విండో అధ్యక్షుడు ఏవీ శ్రీనివాసరెడ్డి, సర్పంచు సుబ్బాయ్య, పార్నపల్లె వైఎస్సార్‌సీపీ నాయకులు పుల్లా నాయుడు, గొర్తి రాఘవయ్య, మాజీ ఉపమండల అధ్యక్షుడు కోనంకి సూర్యనారాయణ, నిమ్మకాయల రంగయ్య, వైఎస్సార్‌సీపీ ఎస్సీ నాయకుడు శ్రీను, మండలంలోని వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.



పెండ్లిమర్రి : మాచునూరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న డాక్టర్ రమ్యతారెడ్డి, డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి



చెన్నూరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డి



పులివెందులలో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ రుక్మిణీ, తదితరులు



సింహాద్రిపురం : ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న గండ్లూరి వీరశివారెడ్డి, తదితరులు

కమలాపురంలో..

కమలాపురం : నగర పంచాయతీ పరిధిలోని 12, 13 వార్డుల్లో హజ్ కమిటీ చైర్మన్ బీఎస్ గౌస్‌లాజం షాషావలి, గౌస్ మున్నా, జిలానీబాషాల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి జగనన్న ప్రభుత్వం మైనార్టీలకు అందించిన సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ముస్లింలకు నవతర్నాలతో కూడిన సంక్షేమ పథకాలు అందించిన ముస్లిం పక్షపాతి జగనన్నను తిరిగి సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఎస్‌సీ పుల్లారెడ్డి, మహ్మద్ సాదిక్, హిదాయతుల్లా, నిఖిల్‌రెడ్డి, ఆర్‌వీఎస్‌ఆర్, ఖాజా హుసేన్, ఖాజాపీర్, సుధాకర్, కొండారెడ్డి, సురేష్, రాజారెడ్డి, ఇర్ఫాన్, మస్తాన్, దేవదానం, మోనార్క్, జాఫర్, ఇర్షాద్, మస్తాన్, జిలాన్, జెట్టి నగేష్, నూర్ తదితరులు పాల్గొన్నారు.



చక్రాయపేట : ఆవులవాండ్లపల్లెలో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న వైఎస్ రాహుల్ రెడ్డి



వేంపల్లెలో ఓట్లు అభ్యర్థిస్తున్న సతీష్‌కుమార్‌రెడ్డి, యువరాజ్‌రెడ్డి తదితరులు



వేంపల్లెలో ఓట్లు అభ్యర్థిస్తున్న జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి



లింగాల : పార్నపల్లెలో తాతను ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ అభిషేక్‌రెడ్డి



కమలాపురం 12వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న గౌస్‌లాజం

తొలిరోజు రెండు నామినేషన్లు

స్వతంత్ర అభ్యర్థిగా అల్లె ప్రభావతి

జమ్మలమడుగు : నామినేషన్ల పర్వం మొదలైంది. గురువారం మొదటి నామినేషన్‌ను స్వతంత్ర అభ్యర్థిగా అల్లె ప్రభావతి నామినేషన్‌ను దాఖలు చేశారు. ఆదేవిధంగా బీజేపీ అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి తరఫున ఆయన భార్య అరుణ తొలిసెట్టు నామినేషన్‌లను దాఖలు చేశారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ నామినేషన్ దాఖలు చేయటానికి అభ్యర్థితో పాటు మరో నలుగురిని మాత్రమే అనుమతించబడుతుందన్నారు.

ఎన్నికల కోడ్ సందర్భంగా నామినేషన్ వేయటానికి గుంపులు గుంపులుగా రాకూడదని వంద మీటర్ల దూరంలో ఉండాలన్నారు. కేవలం ఐదు మంది మాత్రమే వంద మీటర్ల ప్రాంతం నుంచి అనుమతించబడుతుందని వాహనాలకు సైతం ఎటువంటి అనుమతులు లేవన్నారు.

బీటెక్ రవి మాకు బలవంతంగా కండువాలు వేశాడు



రోహన్‌నాగిరెడ్డి ఎదుట తిరిగి వైసీపీ కండువా వేసుకున్న కుమార్లకాలవ వాసులు

చక్రాయపేట : తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బీటెక్ రవి గురువారం మాగ్రామానికి వచ్చి మాట్లాడుదాం రా అనిపిలిచి మాకు బలవంతంగా టీడీపీ కండువాలు వేశాడని కుమార్లకాల్వ వాసులు మండిపడ్డారు. పగులయ్య, గంగరాజు, రాముడు, యేసయ్య, గంగయ్యలు నేరుగా వేంపల్లెలోని మాజీ ఎమ్మెల్సీ సతీష్‌కుమార్‌రెడ్డి ఇంటి వద్దకు వెళ్లారు. అక్కడ సతీష్‌రెడ్డి కుమారుడు రోహన్‌నాగిరెడ్డిని కలిసి బీటెక్ రవి చేసిన మోసాన్ని ఆయనకు వివరించారు. ఆయన వారికి వైఎస్‌ఆర్‌సీపీ కండువాలు వేసి మీడియా దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఉదయం కొండారెడ్డి, రోహన్‌నాగిరెడ్డిలతో కలసి తమ గ్రామంలో ప్రచారం చేశామని చెప్పినా వినకుండా మాట్లాడుదాం రండి అని కండువాలు వేశారని చెప్పారు.

కళాశాలకు కూల్‌వాటర్ ఫిల్టర్ వితరణ

పులివెందుల టౌన్ : పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు కూల్‌వాటర్ ఫిల్టర్‌ను వంట మాస్టర్ రామిరెడ్డి వితరణగా అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, వేంపల్లె కళాశాల ప్రిన్సిపాల్ యోగాంజనేయులు, అధ్యాపక బృందం రామిరెడ్డిని సత్కరించారు.

కమలాపురంలో తొలిరోజు నిల్

కమలాపురం : సాధారణ ఎన్నికల్లో తొలిఘట్టం నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. గురువారం నోటిఫికేషన్ విడుదల చేయడంతో పాటు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అయింది. రెవెన్యూ, పోలీస్ సిబ్బంది అన్ని ఏర్పాటు సిద్ధం చేశారు. మెయిన్ గేటు నుంచి రెండు వైపుల100 మీటర్ల దూరంలో స్టాప్ బోర్డులు ఏర్పాటు చేసి అక్కడ ప్రజలు గుంపులుగా లేకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అలాగే ఆర్‌ఓ కార్యాలయంలో ఆర్‌ఓ గణేష్‌కుమార్‌తో పాటు ఏఆర్‌ఓ సుబ్రహ్మణ్యం, ఇతర సిబ్బంది నామినేషన్లు స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నారు. అయితే మొదటి రోజు ఏ ఒక్క పార్టీ వారూ నామినేషన్లు దాఖలు చేయలేదు.

ఘర్షణ.. ఒకరికి గాయాలు

లింగాల : మండలంలోని మురారిచింతల గ్రామంలో గురువారం జరిగిన ఘర్షణలో చలమారెడ్డి అనే వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ విషయమై చలమారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా 20 మంది పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ బీవీ కృష్ణయ్య తెలిపారు.

కొనసాగుతున్న వలంటీర్ల రాజీనామాలు



మైలవరం ఎంపీడీఓకు రాజీనామా పత్రం అందజేస్తున్న వలంటీర్లు

పులివెందుల టౌన్ : పట్టణంలోని సచివాలయాల్లో పనిచేస్తున్న వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. వివిధ సచివాలయాలలో పనిచేస్తున్న 124 మంది వలంటీర్లు రాజీనామా లేఖను మున్సిపల్ కార్యాలయంలో అందజేశారు. ఇప్పటివరకు మొత్తం 245 మంది వలంటీర్లు రాజీనామాలు చేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గం ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిల గెలుపుకోసం తమ పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు.

మైలవరంలో..

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : మైలవరం మండలం వద్దిరాల గ్రామ పంచాయతీకి చెందిన 11 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. గురువారం మండల పరిషత్ అధికారిణి షంషాద్ భానుకు ఈ మేరకు రాజీనామా పత్రం అందజేశారు. రాజీనామా చేసిన వారిలో ఖలీల్‌బాషా, శివయ్య, నవీన్ కుమార్, సతీష్‌కుమార్, దస్తగిరమ్మ, రామేశ్వరి, శివజ్యోతి, గురు నవీన్‌రెడ్డి, శివానీ, చిన్నప్ప, కమ్మయ్య ఉన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని నిడుజివ్వి గ్రామంలో ఉన్న వలంటీర్లందరు వారి పదవులకు రాజీనామాలు చేశారు. ఈ రాజీనామా పత్రాలను ఎంపిడీఓ జాషువాకు అందజేశారు. జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను భారీ మెజార్టీతో గెలుపొందేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు.

టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలోకి చేరిక



పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న గండ్లూరి వీరశివారెడ్డి, తదితరులు

సింహాద్రిపురం : మండలంలోని హిమకుంట్లకు చెందిన వెంకటసుబ్బారెడ్డి, శివానందరెడ్డి, పోరెడ్డి శంకర్‌రెడ్డి, పోరెడ్డి రాజేశ్వర్‌రెడ్డిలు గురువారం వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకులు గండ్లూరి వీరశివారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, నెట్‌క్యాబ్ డైరెక్టర్ కిషోర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి కుమారుడు తుషార్ నాగిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.



సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలోకి చేరిన టీడీపీ నాయకులు

లింగాల : మండలంలోని చిన్నకుడాల గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు గురువారం మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ సతీష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు రమణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డిలు సతీష్‌కుమార్‌రెడ్డి ఇంటివద్దకు వెళ్లి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరివెంట దొండ్లవాగు విద్యానందరెడ్డి, మోహన్‌రెడ్డి ఉన్నారు.

జాగ్రత్తలు పాటించి అగ్ని ప్రమాదాలను నివారించవచ్చు

కమలాపురం : చిన్న చిన్న జాగ్రత్తలు పాటించి అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని ఎస్‌ఎఫ్‌ఓ శివశంకర్ రెడ్డి తెలిపారు. ఈనెల 14వ తేదీ నుంచి జరుగుతున్న అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక డిగ్రీ కళాశాలలో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే వాటిని ఎలా ఎదుర్కోవచ్చని ప్రత్యక్షంగా డెమో చేసి చూపించారు. పెద్దపెద్ద భవనాల్లోపై అంతస్తుల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు అగ్ని ప్రమాదాలకు గురైనప్పుడు ప్రాణనష్టం జరగకుండా, సులభంగా వారినిపై అంతస్తుల్లో నుంచి కిందికి ఏ విధంగా తీసుకు రావచ్చో ఫైర్ సిబ్బంది ద్వారా చేసి చూపించారు. అనంతరం ఎస్‌ఎఫ్‌ఓ మాట్లాడుతూ చిన్నచిన్న జాగ్రత్తలు పాటించి అగ్ని ప్రమాదాలను నివారించవచ్చన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు 101కు కాల్ చేయాలన్నారు.

పులివెందులలో..

పులివెందుల రూరల్ : పట్టణంలోని గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గ్యాస్, అగ్నిప్రమాదాల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఫైర్‌స్టేషన్ ఇన్‌చార్జ్ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా వివిధ పద్ధతుల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫైర్‌స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



కమలాపురంలో అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

వేసవిలో జాగ్రత్తలు పాటించాలి

ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి

కడప ఎడ్యుకేషన్ : మండుతున్న ఎండల్లో వృద్ధులు, విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్సీ ఎంవీ.రామచంద్రారెడ్డి సూచించారు. రాయల్ రసీద్ అసోసియేషన్ అధ్యక్షుడు రాయల్ కరీముల్లా వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముద్రించిన కరపత్రాలను గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు ఈ ఎండలలో ఎలాంటి ఆటలు ఆడవద్దని, తల నొప్పి, నీరసం లక్షణాలు కనిపించిన తక్షణమే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. సాయిబాబా విద్యా సంస్థల సీఈఓ సుధీర్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

అభ్యుదయ గీతాల రచనపై శిక్షణ

కడప కల్చరల్: కడప నగరంలోని బాలలకు చిత్రలేఖనం, అభ్యుదయ గీత రచనలలో శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి అనూరాధ తెలిపారు. సంస్థ సభ్యులతో కలిసి గురువారం కార్యక్రమాల కరపత్రాలను ఆమె ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ కడప బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 24వ తేదీ నుంచి మే 10 వ తేదీ వరకు వేసవి శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పేర్లను 9441035961, 9642488205, 9849496545 నెంబర్లలో నమోదు చేసుకోవాలని సూచించారు.